# క్రమ శిక్షణలో దేవుని ప్రజలకు యెహోషువా మాదిరిగా నిలిచాడు

పిల్లలకు బోధించేవారు C6b పాఠం చదివి అధ్యయనం చేయాలి


**ప్రార్థన :** "ప్రియమైన దేవా, మమ్మల్ని బాధపెట్టిన వారిని యేసువలె సరిదిద్ది బాగుచేయడానికి మాకు సహాయం చేయి"

**1. తప్పు చేస్తున్న విశ్వాసులను సరిదిద్ది బాగుచేయడానికి ప్రార్థన పూర్వకంగా సిద్ధపడండి.**

**యెహోషువా 1:6–11లో** క్రమశిక్షణను పాటించడానికి దేవుడు యెహోషువాను ఏం చేయమన్నాడో చూడండి.

తన ప్రజలను ఐగుప్తు దాస్యం నుండి విడిపించిన తర్వాత దేవుడు వారిని 40 సంవత్సరాలపాటు అరణ్యంలో అటుఇటూ తిరుగనిచ్చాడు. ఎందుకంటే వారాయనను నమ్మలేదు గనుక. వారి నాయకుడైన మోషే చనిపోక ముందు, తాను అబ్రాహాము సంతానానికి వాగ్దాన చేసిన దేశాన్ని జయించి ఆక్రమించుకోవడానికి దేవుడు యెహోషువాను సిద్ధపర్చాడు. ఈ సైనిక చర్య అంతటిలో యెహోషువా క్రమశిక్షణను పాటించాడు. యెహోషువా 5–8 అధ్యాయాలలో ఉన్న ఉదాహరణను గమనించండి.

పాపంలో నిలిచి ఉండే విశ్వాసులను సరిదిద్దడమనేది మీరు ఎదుర్కొనే వాటిన్నింటిలో కఠినమైన విషయం. మనం దానిని ఎంతో సహనంతోనూ ప్రేమతోనూ చేయాలి. వాక్యం మరియు పరిశుద్ధాత్ముని నడిపింపుతోనే మీరది చేయగలరు. ఆఫ్రికా దేశంలోని ఒక గ్రామాన్ని దర్శించిన ఒక సంఘ నాయకుడు అక్కడ ఒక ఇంట్లోకి ప్రవేశిస్తుండగా, ఆ ఇంటి యజమాని "ఆగండి! నెమ్మదిగా వెనెక్కి వెళ్ళండి!" అని అరిచాడు. సుమారుగా 2 మీటర్ల పొడవున్న ఒక నల్లని తాచుపాము మంచం మీద అటుఇటు కదులుతూ వారినే గమనిస్తుంది. "అది కళ్ళలో విషాన్ని చిమ్మి తర్వాత కాటేస్తుంది" అన్నాడాతడు. పామునెలా పట్టుకోవాలో తెలిసిన ఆ గ్రామస్థుడు దాన్ని పట్టుకొని ఇంటి నుండి తీసేసి, ఇంటిని సురక్షితం చేశాడు.



మీ సహవాసంలో పాపముంటే అది విషసర్పం వంటిదే. మీరు దాన్ని నిర్లక్ష్యంగా వదిలేస్తే అందరిలోకి విషాన్నెక్కిస్తుంది. అయితే దానినెలా తొలగించాలో మీరు తెలుసుకొని ఉండాలి. లేకపోతే అది మిమ్మల్ని విషపూరితం చేస్తుంది.

మన సహవాసంలో నుండి పాపాన్ని ఎలా తొలగించాలో దాని బారిన పడిన వారినెలా బాగుచేయాలో **మత్తయి 18:15–18లో** యేసు మనకు చెప్పాడు.

తప్పుచేసిన వానిని ముందుగా సరిచేయుటకు మనము ఏమి చేయవలెనో **మత్తయి 18:15**లో చూడుము.

- మనమెవరిని సరిదిద్దాలి?

*(జవాబు : "ఒక సహోదరున్ని" మనం క్రీస్తునందు మన సహోదరులను సరిదిద్దాలి. క్రీస్తు శరీరానికి చెందని వారిపై కాపరికి ఏ హక్కులేదు. ఒకవేళ ఎవరైనా విశ్వాసియా కాదా అన్న అనుమానం ఉంటే మీరేం చేయలేరు.*

- మనం దేనిని సరిదిద్దాలి?

*(జవాబు : "ఒకవేళ నీ సహోదరుడు నీ యెడల తప్పిదం చేస్తే....అతడు తప్పు చేసాడని మీకు కచ్ఛితంగా తెలుసా? నిర్ధారించుకొన్నారా? ఒకవేళ చెప్పుడు మాటలు విని మీరు ఎవరినైనా గద్దిస్తే అతన్ని లేదా ఆమెను గాయపర్చిన వారవుతారు ఒక కాపరిగా మీరతని నమ్మకాన్ని పోగొట్టుకొంటారు)*

- తప్పు చేసిన వారితో ముందుగా ఎవరు మాట్లాడాలి?

*(జవాబు : "నీ యెడల తప్పిదం చేసిన యెడల...తప్పు చేసిన విశ్వాసి ముందుగా ఇతర విశ్వాసులతో సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి. అందరితో సమస్యను చర్చించే ముందు తప్పు చేసిన వ్యక్తితో నేరుగా మాట్లాడాలి. విశ్వాసులకు బోధించండి. విశ్వాసుల మధ్యగల సంబంధాలు పాడైన సందర్భాలలో వారు తమంతట తాము వాటిని సరిచేసుకోలేనప్పుడే కాపరి వాటిని సరిచేయడంలో సహాయపడాలి)*

- తప్పు చేసిన వ్యక్తి ఎవరితో ముందుగా మాట్లాడాలి?

*(జవాబు : నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు...ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. గాయపడిన విశ్వాసి తనను బాధపెట్టిన విశ్వాసిని వ్యక్తిగతంగా ఏకాంతంలో కలుసుకోవాలి. ఇది చాలా కష్టమైన విషయం కాని అలా చేయడానికి పరిశుద్ధాత్ముడు మనకు సహాయం చేస్తాడు. ఒక కాపరిగా మీరు విశ్వాసులను సరిదిద్దేటప్పుడు ఏకాంతంలో ఎవరి దృష్టికి రాకుండా సరిచేయాలి. వారితో మాట్లాడిన విషయాలను, వారి సమస్యలను, ఎవరితోనూ చెప్పకండి. చివరికి మీ భార్యకు కూడ! జ్ఞానంగల కాపరులు విశ్వాసులను సరిదిద్దే పనిని వ్యక్తిగత సలహా సంప్రదింపుల సమయంలోనే చేస్తారు. ఏ విధమైన పాపం లేదా ఎంత పాపం గూర్చి మాట్లాడడం జరిగిందో ఇతరులెవరూ తెలుసుకోనవసరంలేదు.)*

- ఒకవేళ విశ్వాసి దిద్దుబాటును అంగీకరిస్తే ఫలితమేమిటి?

*(జవాబు : "అతడు నీ మాట వినిన యెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. జాగ్రత్తగా వివేకంతో సరిదిద్దితే మన సహోదరులతో సంబంధం బలపడుతుంది. మన పిల్లలు కూడా ఏమైనా తప్పుచేస్తే, మనం వారిని ప్రేమిస్తాం గనుక వారిని క్రమపర్చడానికి అవసరమైన దిద్దుబాటు చేస్తాం. మరియు వారిని క్రమశిక్షణలోకి తీసుకొని వస్తాం. అయితే వారిని ప్రేమిస్తున్నాం గనుక క్రమశిక్షణలో ఉంచుతున్నామని వారికి నిశ్చయత కలిగించాలి. అలాగే మన సహవాసంలో తప్పుచేసిన విశ్వాసులను కూడా శిక్షించడానికి కాక, బాగు చేయడానికి సరిదిద్దాలి మరియు క్రమపర్చాలి.)*

ఒకవేళ తప్పు చేసిన విశ్వాసి మన దిద్దుబాటును అంగీకరించకపోతే ఏం చేయాలో **మత్తయి 18:16లో** చూడండి.

*(జవాబు : "ఇద్దరు ముగ్గురు సాక్షుల యెదుట ప్రతిమాట స్థిరపర్చబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము..." ఇతరుల ఎదుట మనం అతనితో/ఆమెతో మాట్లాడాలి)*

ఒకవేళ ఆ తప్పు చేసిన విశ్వాసి మారడానికి ఇష్టపడకపోతే చివరగా ఏంచేయాలో **మత్తయి 18:17**లో చూడండి.

*(జవాబు : సంఘ కాపరి ఎదుట ఆ విశ్వాసిని సరిదిద్దాలి. ఒకవేళ అతడు సంఘం మాట కూడా వినకపోతే విశ్వాసులు అతనితో సాంగత్యం మానుకోవాలి. అతడు పశ్చాత్తాపపడనంత వరకు అతనితో కలిసి ప్రభురాత్రి భోజనంలో పాల్గొనవద్దు. అతడు పశ్చాత్తాపపడితే తిరిగి సత్సంబంధం కొనసాగించడంలో ఆలస్యం చేయకండి. లేకపోతే అతడు నిరాశతో కృంగిపోతాడు. (2 కొరింథీ 2:6-7).)*

విశ్వాసులలో అనైక్యతను పెంచి వారిని విభజించే వారితో ఏం చేయాలో **తీతు 3:10-11**లో చూడండి.

**గలతి 6:11** చదివి క్రింది విషయాలు కనుక్కోండి.

- తప్పుచేసిన విశ్వాసితో ఏకాంతంలో మాట్లాడినా అతడు వినకపోతే మనతోపాటు ఎటువంటి వ్యక్తులను తీసుకొని వెళ్ళాలో గమనించండి?
- మనమెవరినైనా సరిదిద్దేటప్పుడు మనకెటువంటి దృక్పథముండాలి?
- మనమెవరినైనా సరిదిద్దేటప్పుడు ఏ విషయాలలో జాగ్రత్తగా ఉండాలి?

**అపొస్తలుల కార్యములు 20:28-31**లో సంఘకాపరులు ఏ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పౌలు చెప్పాడు? తోడేళ్ళు ఏం చేస్తాయని అన్నాడు?

**2. వారమంతా చేయవల్సిన కార్యక్రమాలను మీ జతపని వారితో కలిసి రూపొందించండి.**

ఒక విశ్వాసికి మరొక విశ్వాసిపట్ల ఏదైనా మనస్పర్థ ఉన్నట్లయితే యేసు చెప్పినట్టుగా చేయాలి. (పాఠం మొదటిభాగం)

"తోడేళ్ళ"ను దర్శించి వారితో కచ్చితంగా వ్యవహరించండి.

గలతి 6:1లో చెప్పబడినట్టుగా తప్పుచేసిన విశ్వాసులతో మాట్లాడే ముందు ప్రశాంతమైన మనసును మరియు ధైర్యాన్ని ఇవ్వమని దేవున్ని ప్రార్థించండి.

బాగుపడి మంచి స్థితికి రావల్సిన అవసరమున్న ఏ విశ్వాసి కొరకైనా లేక ఏ విశ్వాసితోనైనా ప్రార్థించండి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమ ప్రణాళిక రూపొందించండి.**

యెహోషువా ఇశ్రాయేలీయులను ఏ విధంగా క్రమశిక్షణలో ఉంచాడో క్లుప్తంగా వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి.

తప్పు మార్గంలో ఉన్న విశ్వాసులను సరిదిద్దడంలో వివిధ దశలను వివరించండి. పైన సూచించిన సెక్షన్ 1 క్రింద ఉన్న ప్రశ్నలను అడుగుము.

క్రీస్తు శరీరంలో క్రమశిక్షణ యొక్క ఉద్దేశాన్ని మరియు ప్రాముఖ్యతను వివరించండి.

- క్రమశిక్షణ అంటే విశ్వాసులు యేసుకులోబడేలా చేయడమే కాని మానవ నియమాలకు లోబడమని బలవంతపెట్టడం కాదు.
- తప్పు చేస్తున్న విశ్వాసులను శిక్షించడానికి కాక వారిని బాగుచేసి పూర్వస్థితికి తీసుకొని రావడం కొరకే మనం వారిని సరిదిద్దాలి. "యెహోషువా కాలంలో ఇశ్రాయేలీయులు "చంపే శక్తిగల ధర్మశాస్త్రంలోని అక్షరాల ఆధీనంలో ఉండేవారు (2 కొరింథీ 3:6) కాని యేసు వచ్చాడు గనుక ఇప్పుడు మనం కృప క్రింద ఉన్నాం.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటిక, కవిత మొదలైన వాటిని ప్రదర్శించాలి. ప్రశ్నలడగాలి?

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి 1 కొరింథి 11:23–30 చదవండి. అర్హత లేకుండా రొట్టె విరిచిన వారిని దేవుడే విధంగా శిక్షించాడో వివరించండి. వారు క్రీస్తు శరీరాన్ని గౌరవించలేదు. శరీరమంటే మూడు విషయాలు. అవి మూడు ఒక్కటే అని దేవుడు పరిగణిస్తాడు. సిలువ మీద శ్రమపడిన యేసు శరీరం, కలిసి రొట్టె విరిచే విశ్వాసుల శరీరం మరియు"ఇది నా శరీరం" అని యేసు ఏ రొట్టెను గూర్చి చెప్పాడో ఆ రొట్టె.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా ఏర్పడి క్రీస్తు శరీరంలో పరిశుద్ధత మరియు క్రమశిక్షణను పాటించడానికి సహాయం చేయమని దేవున్ని ప్రార్థించండి మరియు ఈ వారపు అంశాన్ని గూర్చి చర్చించండి.

తప్పు చేస్తున్న విశ్వాసి తన తప్పు తెలుసుకొన్నప్పుడు, యేసు చెప్పిన నియమాలను పాటిస్తూ ఆ విశ్వాసిని సరిదిద్దినప్పుడు, అతడు బాగుపడి పూర్వస్థితికి వచ్చిన తర్వాత అందరి ముందు దేవున్ని స్తుతించడానికి ఇష్టపడితే సాక్ష్యమివ్వడానికి అవకాశమివ్వండి.

అందరు కలిసి **గలతి 6:1** కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net